

భూదాన్‌పోచంపల్లిలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

## బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం

బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలని పార్టీ శ్రేణులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలను, నూతన మ్యానిఫెస్టోను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈవీఎం ప్యాడ్‌పై కారుగుర్తును చూపిస్తూ ఓటింగ్‌పై అవగాహన కల్పించారు.



వలిగొండ : గోకారంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



భువనగిరి సిటీ : 23వ వార్డులో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



భూదాన్‌పోచంపల్లిలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ పట్టణ ఇన్‌చార్జి రమేశ్



ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన యువకులు

## బీఆర్‌ఎస్‌లో చేరికలు

భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 27 : మండలంలోని పలు వార్డులకు చెందిన 40 మంది యువకులు ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో సోమవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, రైతు బంధు సమితి జిల్లా డైరెక్టర్ గోరంటి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు సీత వెంకటేశం, పట్టణ ఇన్‌చార్జి తడక రమేశ్, కౌన్సిలర్లు కర్నాటి రవీందర్, గుండు మధు, దేవరాయకుమార్, సామల మల్లారెడ్డి, నాయకులు మైల ఐలయ్య, కందాడి రఘుమారెడ్డి, నోముల ఉపేందర్‌రెడ్డి, రావుల యాదగిరి, గోదాసు జంగయ్య, చింత కింది కిరణ్, జింకల యాదగిరి, కొమ్ము శ్యామ్, తంగెళ్ల దశరథ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీలు నీటి మీది బుడగలే..

- ఆ పార్టీ నాయకులకు పదవుల వ్యామోహం తప్ప అభివృద్ధి పట్టదు
- మరోసారి అవకాశమిస్తే మీ సేవకుడిగా పని చేస్తా..
- ఎన్నికల ప్రచారంలో బీఆర్‌ఎస్ భువనగిరి అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరి అర్బన్, నవంబర్ 27 : కాంగ్రెసోళ్లను నమ్మితే కటిక చీకట్లోకి తోసేస్తారని, వాల్లు చెప్పే హామీలన్నీ నీటి మీది బుడగలేనని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని కిసాన్‌నగర్‌లో నిర్వహించిన రోడ్ షోలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నాయకలు వారంటీ లేని గ్యారెంటీలతో వస్తున్నారని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. కరెంట్‌పై పూటకో మాటమార్చే వాళ్లను నమ్మితే గోస పడుతారని చెప్పారు. బీఆర్‌ఎస్ పాలనలో భువనగిరిలో జరిగిన అభివృద్ధి కళ్లముందే కన్పిస్తుందన్నారు. పార్కుల అభివృద్ధి, సీసీ రోడ్లు, కరెంట్ ఆఫీస్ రోడ్డు మార్గం వెడల్పు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. మరింత అభివృద్ధి జరుగాలంటే కారుగుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్ భవానీగంగాధర్, నాయకులు పాల్గొన్నారు.



భువనగిరి అర్బన్ : భువనగిరిలో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

# అభివృద్ధి చెందిన రాష్ట్రాన్ని ఆగం చేసుకోవద్దు

**బీబీనగర్ రోడ్ షోలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి**

బీబీనగర్, నవంబర్ 27 : కష్టపడి సాధించుకున్న తెలంగాణను అభివృద్ధి చేసుకున్నం.. కాంగ్రెస్‌ను నమ్మి అభివృద్ధి చెందిన రాష్ట్రాన్ని ఆగం చేసుకోవద్దని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం బీబీనగర్‌తో పాటు కొండమడుగు గ్రామంలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన మాట్లాడారు. కోట్ల రూపాయల నిధులతో బీబీనగర్ పట్టణాన్ని అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. పట్టణంలో ప్రధాన సమస్యగా ఉన్న రైల్వే బ్రిడ్జిని నిర్మంచుకున్నామన్నారు. దళితులందరికి దళిత బంధు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగల్ రెడ్డి, రైతు బంధు సమితి మండల కో ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, ఉప సర్పంచ్ దస్తగిరి, పట్టణాధ్యక్షుడు నారగోని మహేశ్, నాయకులు కాసుల సత్యనారాయణగౌడ్, మంగ అశోక్, సన్నిబోయిన ప్రసాద్, ఎండీ అక్బర్, గుంటిపల్లి లక్ష్మీనారాయణ, పిట్టల శ్రీనివాస్, కట్ట పాండు, జమ్మిగారి జనార్దన్, పాల్గొన్నారు.



బీబీనగర్ రోడ్ షోలో ప్రజలకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి



బీబీనగర్ రోడ్ షోలో పాల్గొన్న ప్రజలు

## కార్తీక దీపోత్సవం

భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 27 : పట్టణంలోని లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో సోమవారం కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జల దీపోత్సవంలో ప్రముఖ సినీ నటి ఆమని, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సతీమణి వనితారెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి, మాజీ ఎంపీపీ సార సరస్వతి, కౌన్సిలర్ రజిత పాల్గొన్నారు.

భువనగిరి కలెక్టరేట్ : కార్తీక పౌర్ణమి వేడుకలు మండలంలోని తాజ్‌పూర్, అనంతారం, హన్మాపురం, నాగిరెడ్డిపల్లి, వడాయిగూడెం, నందనం, బొల్లేపల్లి, సూరేపల్లి, బస్వాపురం, వడపర్తి, నమాత్‌పల్లిలో సోమవారం ఘనంగా నిర్వహించారు. తాజ్‌పూర్ త్రిలింగేశ్వర ఆలయంలో సత్యనారాయణ వ్రతాలు, అభిషేకాలు చేపట్టారు. సురేంద్రపురి పంచముఖ హనుమదీశ్వర ఆలయంలో గణపతి పూజ, పంచముఖ పరమేశ్వర మూలమూర్తికి రుద్రాభిషేకం, దీపోత్సవం చేపట్టారు.



భూదాన్‌పోచంపల్లిలోని లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో కార్తీక దీపోత్సవంలో పాల్గొన్న సినీ నటి ఆమని, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సతీమణి వనితారెడ్డి



భువనగిరి కలెక్టరేట్ : సురేంద్రపురిలో పూజల్లో పాల్గొన్న విశ్రాంత ఐఏఎస్ అధికారి లక్ష్మీకాంతం



వలిగొండ : సంగెం భీమలింగేశ్వరస్వామికి అభిషేకం చేస్తున్న భక్తులు



భూదాన్‌పోచంపల్లి : కనుముక్కులలో వేంకటేశ్వరస్వామి ఆలయంలో..